## ఫొటో జర్నలిస్టులకు ఘన సన్మానం



8లో..

వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 355 బుధవారం | 21 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల రూ. 5

# సెల్లార్లు.. మురికి కూపాలు

వివరాలు 2లో..






నగరంలో నిర్మిస్తున్న భారీ వాణిజ్య సముదాయాలకు సెల్లార్లు తప్పనిసరి. సెల్లార్లను పార్కింగ్‌కు మాత్రమే వినియోగించాలి. ఆ మేరకు నగర పాలక సంస్థ నుంచి భవన యజమానులు అనుమతులు తీసుకుంటారు. భవన నిర్మాణం జరిగే వరకు ప్లాన్ ప్రకారమే ఉంటుంది. ఆ తర్వాత ఆ ప్రాంతంలో సెల్లార్ ఉండదు. కొంత మంది సెల్లార్‌లను వివిధ వాణిజ్య వ్యవహారాలకు వినియోగించుకుంటుండగా, మరి కొందరు వాటిని పెద్దగా పట్టించుకోకపోవడంతో అవి మృత్యు నిలయాలుగా మారుతున్నారు. మురికి నీరు నిలువ ఉండే గుంతలుగా తయారవుతున్నాయి. ఈగలు, దోమలకు నిలయాలుగా మారి డెంగీ, మలేరియా లాంటి వ్యాధులకు కారణమవుతున్నాయి. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటిస్తున్న బల్దియా అధికారులు కొబ్బరి బోండాలు, చిన్న చిన్న మురికి నీటి ఆవాసాలపై దృష్టి పెడుతున్నారు తప్ప అధిక మొత్తంలో మురుగు నీరు నిలువ ఉన్న సెల్లార్లపై మాత్రం దృష్టి పెట్టడంలేదు. అధికారుల పట్టింపు లేమితో నగరంలోని సగానికిపైగా సెల్లార్లు బురద నీటితో నిండుకొని నిరుపయోగంగా మారాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పలు సెల్లార్లలోకి డ్రైనేజీ పైపులు లీకై వ్యర్థాలు నిండుకోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. వివిధ సీజనల్ వ్యాధులతో నగర ప్రజలు మంచం పడుతున్న నేపథ్యంలో బల్దియా అధికారులు మురికి నీటి గుంతలుగా మారిన సెల్లార్లపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**- వరంగల్ వాయిస్, హన్మకొండ**

- ఈగలు, దోమలకు ఆవాసాలు
- దుర్వాసన వెదజల్లే కేంద్రాలు
- నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు
- రోడ్లపైనే పార్కింగ్
- ట్రాఫిక్‌కు అంతరాయం



## గుంతలో పడిన వ్యక్తిని కాపాడిన ఇన్ స్పెక్టర్

### అభినందించిన డీజీపీ



## సీనియర్ సిటిజన్లకు మెరుగైన జీవితం

ఘనంగా ప్రపంచ సీనియర్ సిటిజన్స్ డే


2లో..



8లో..

## అభివృద్ధికి అండగా ఉంటా

### పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



8లో

## అనాథగా మారుతున్న అంగన్వాడీ కేంద్రాలు

- సమయపాలన పాటించని వైనం
- సీడీపీఓ లేక పర్యవేక్షణ కరువు

# సెల్లార్లు.. మురికి కూపాలు




**ఈగలు, దోమలకు ఆవాసాలు**

**దుర్వాసన వెదజల్లే కేంద్రాలు**

**నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు**

**రోడ్లపైనే పార్కింగ్**

**ట్రాఫిక్‌కు అంతరాయం**




**వరంగల్ వాయిస్, హన్మకొండ:** నగరంలో భారీ వాణిజ్య సముదాయం నిర్మించాలంటే సెల్లార్ తప్పనిసరి. అది ఉంటేనే అనుమతులు లభిస్తాయి. అయితే సెల్లార్ ను కేవలం వాహనాల పర్కింగ్ కోసమే వినియోగించాలి. ఎట్టి పరిస్థితిలోనూ వాటిని ఇతర అవసరాలకు వినియోగించరాదు. కాని ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగానే సెల్లార్ లను నిర్వహిస్తున్నారు. వాణిజ్య కేంద్రాల్లో భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో గజం స్థలం కూడా వృథాగా పోనీయడంలేదు. దీంతో పెద్దఎత్తున ఉండే సెల్లార్ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టి లీజులకు, అద్దెలకు ఇస్తూ యజమానులు సొమ్ము చేసుకుంటున్నారు. నగరంలో ఇది పరిపాటిగా మారింది.

### సెల్లార్ తప్పనిసరి..

మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రెండు అంతకు మించి అంతస్థుల నిర్మాణాలు చేపడుతున్న సమయంలో సెల్లార్ నిర్మాణం కోసం విధిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. సెల్లార్ నిర్మాణం చేపట్టాలంటే గృహ నిర్మాణాలయితే 990 గజాల స్థలం, కమర్షియల్ ఐతే 500 గజాల స్థలం తప్పనిసరిగా ఉండాలి. అదికూడా స్థలం మట్టిని పరిశీలించి రిపోర్ట్స్, అగ్నిమాపక అనుమతులు, భవన నిర్మాణం అయిన తర్వాత ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే ఆ భవనం చుట్టూర అగ్నిమాపక వాహనం తిరిగే విధంగా స్థలం ఉండాలి.

### మురికి గుంతలు..

నగరంలోని అనేక సెల్లార్లు మురుగు నీటి గుంతలుగా



మారాయి. అక్కడ అధిక మొత్తం మురుగు నీరు రోజుల తరబడి నిలువ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీనికి తోడు మానవ వ్యర్థాలు, ఇతర వాడి పడేస్తున్న వాటిని సైతం సెల్లార్లలో పారేయడంతో అవి ఖంపుకొడుతున్నాయి. దీంతో ఆయా ప్రాంతాలు ఈగలు, దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. అక్కడినుంచి పుట్టుకొస్తున్న దోమలు చుట్టు పక్కల ప్రాంతాల వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పలు వాణిజ్య సముదాయాల్లో ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహిస్తున్నప్పటికీ బురద మయంగా మారుతున్న సెల్లార్లపై ఎవరూ దృష్టి పెట్టడం లేదు. ప్రతి శుక్రవారం వరంగల్ మహా నగర పాలక సంస్థ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు డ్రై డే నిర్వహిస్తున్నా సెల్లార్ లను మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. హనుమకొండ అశోక జంక్షన్ పరిధిలో ఎప్పుడు రద్దీగా ఉండే రుచి హెూటల్ కింద ఉన్న సెల్లార్ లో వర్షపు నీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు, కస్టమర్లు ఆరోపిస్తున్నారు. రుచి కరమైన టిఫిన్స్ కోసం వస్తే ఒకవైపు దుర్వాసన, మరోవైపు దోమలు, ఈగల బాధలు తప్పడంలేదంటున్నారు.

### పర్యవేక్షణ కరువు..

సెల్లార్ లను వాహనాల పార్కింగ్ కోసం వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత సదరు వాణిజ్య సముదాయం యాజమాన్యంపై ఉంటుంది. కాని అధికారుల అలసత్వంతో త్రినగరిలోని సగానికి పైగా భవనాల్లో సెల్లార్లను ఇతర అవసరాలకు వాడుతున్నారు. హంటర్ రోడ్డులోని ప్రధాన కూడలిలో ఉన్న సెల్లార్ లో ఏకంగా బార్ నిర్వహిస్తున్నారు. బాలసముద్రంలో హాస్పిటల్, నక్కల గుట్టలో షాపింగ్ మాల్ చెకింగ్ పాయింట్, మరో ప్రాంతంలో టీ స్టాల్, సెక్యూరిటీ లేదా వాచ్ మెన్ రూములు ఇలా వారి అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకొని వినియోగించుకుంటున్నారు. అయితే సెల్లార్ లలో ఇతర వ్యవహారాలు నిర్వహించే వారిని గుర్తించి వారికి భారి జరిమానాలు విధించాల్సి ఉన్నా కింది స్థాయి సిబ్బంది ముడుపులు తీసుకొని చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. ఢిల్లీలో ఇలాగే సెల్లార్ ను కోచింగ్ లైబ్రరీలుగా వినియోగించడంతో భారీ వరద నీరు వచ్చి ముగ్గురు యువకులు మృతి చెందిన విషయాన్ని నగర వాసులు గుర్తు చేస్తున్నారు. ఇలాంటి ప్రమాదం ఓరుగల్లు నగరంలో జరుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత బల్దియా పాలకవర్గంపై ఉందంటున్నారు.

# జానపద కళా రూపాలను ప్రభుత్వం కాపాడాలి

**కళాకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**సకల కళ సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు భాస్కర్**





**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** మన సంస్కృతి, సంప్రదాయలకు మూలం జానపద కళలు. అలాంటి కళారూపాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలి. పురాతన కథల్ని నేటి తరానికి తెలిపే విధంగా కళాకారులకు అవకాశలు కల్పించాలని సకల కళ సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం భాస్కర్ కోరారు. ప్రపంచ జానపద దినోత్సవం శుభాకాంక్షలతో ఒక్క రోజు, ఒక్క పూట జానపద సంబురాలు జరపుకోవటం కాదు ఈ దేశంలో ఉన్న జానపద కళారుపాలు నేడు కనిపించకుండా పోయే పరిస్థితి రాకముందే ఆ కళారుపాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విదేశీ విష సంస్కృతిలో మనం మునిగిపోతున్నాం. టీవీలు, సినిమాలు, సెల్లు ఫోన్లు, కంప్యూటర్లు, డీజేపీ, పబ్బులు, అడ్వాన్స్ టెక్నాలజీ పేరుతో యువతను తప్పుతోవా పట్టిస్తున్నారు. దీంతో అనేక అకృత్యాలు జరుగుతున్నాయి. అందుకే దేశంలో మన సంప్రదాయ కళా రూపాలను తిరిగి వెలుగులోకి తేవాలి. పద్య, సాంఘిక నాటకాలు ద్వారా మన విలువలను కాపాడుకోవాలి. ప్రతి రాష్ట్రంలో సంప్రదాయ కళల శిక్షణ తరగతులు నిర్వహించడం ఒక్కో కళకు ప్రత్యేకంగా డిప్లమా కోర్సుల మాదిరిగా నేర్చుకున్న కళాకారులకు ఉపాధి కల్పనా కల్పించాలన్న డిమాండ్ పెరుగుతోంది. రాష్ట్రంలో ఉన్న కళారుపాలు ప్రదర్శన కొరకు ప్రతి జిల్లా కేంద్రంలో కళా భవనాలు నిర్మించాలని, కళాకారులకు బుజకిరీటాలు, వస్త్ర సామాగ్రి లాంటి ఏరుపాట్లు చెయ్యాలని, ప్రత్యేకంగా తెలంగాణలో కళాకారుల పాత్ర చాలా గొప్పది పాటతో ప్రత్యేక రాష్ట్రం తీసుకొచ్చుకున్నాం. ఇది జగమెరిగిన సత్యం. ఇలాంటి ఉద్యమ జానపద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, కళాకారులకోసం ఏర్పాటు చేసిన సాంస్కృతిక సారథిలో 550మంది కళాకారులకు ఉపాధి చూపారు సంతోషం ఇంకా కళాకారులూ ఉన్నారు. వారికీ కుడా ఉపాధి కావాలి అందుకోసం టీఎస్ఎస్ లో సంఖ్య పెంచాలి. మిగిలిన కళాకారులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ల మాదిరి కళాకారులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎలాంటి షరతులు లేకుండా రూ.10లక్షల సప్సిడీ రుణాలు మంజూరు చేయాలని, అలాగే జానపద ఉద్యమ కళాకారులకు ఫ్రిడమ్ పైటర్స్ మాదిరిగా పింఛన్లు ఇవ్వాలని గడ్డం సుధాకర్ డిమాండ్ చేశారు. అప్పుడే మన కళలుప్రాణంతో ఉంటాయని, కళాకారులూ సగర్వంగా తలెత్తుకొని జీవిస్తారన్నారు. ఈ సందర్భంగా కళాకారులకు, కళా పోషకులకు, కాలాభిమానులకు ప్రజలందరికీ ఆయన ప్రపంచ జానపద దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సీనియర్ సిటీజన్లకు మెరుగైన జీవితం

**కంఠంశెట్టి లక్ష్మణరావు**



**వరంగల్ వాయిస్, విశాఖపట్నం :** సీనియర్ సిటిజన్లకు మెరుగైన జీవితం అందించాలని విశాఖపట్టనానికి చెందిన కంఠంశెట్టి లక్ష్మణరావు కోరారు. ప్రపంచ వ్యాప్తంగా 1991 నుంచి ప్రతి ఏడు ఆగస్ట్ 21న ప్రపంచ సీనియర్ సిటిజన్స్ డే జరుపుకుంటారన్నారు. 60 ఏళ్లు పైబడిన వారిని సీనియర్ సిటిజన్‌లుగా పరిగణిస్తారన్నారు. సీనియర్లు దశాబ్దాలుగా ఏదో ఒక శాఖలో సేవలందించడంతోపాటు దశాబ్దాలుగా పన్నులు కూడా చెల్లించినందున వారికి జీఎస్టీ లేకుండా సబ్సిడీపై ఆరోగ్య బీమాను అందించడంతోపాటు ఉచిత రవాణా సదుపాయాలు కల్పించాలని, సబ్సిడీ ధరలకు మందులు, ల్యాబ్‌టెస్ట్‌లు, ఆసుపత్రి చికిత్సలు అందించాలని కోరారు. వారి బ్యాంకు డిపాజిట్లపై 0.5 శాతానికి బదులుగా ఒక శాతం అదనపు వడ్డీ చెల్లించాలన్నారు. వెస్టన్ కోమోడ్‌లతో టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, బహిరంగ ప్రదేశాలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, మరుగుదొడ్లు సరిగా నిర్వహించకపోవడంతో జూ పార్కులు, మ్యూజియం, లైబ్రరీ, దేవాలయాలు వంటి బహిరంగ ప్రదేశాలకు ఇప్పుడు సీనియర్లు వెళ్లడం కష్టంగా మారిందన్నారు. ఈ చర్యలు అమలైతే వృద్ధులకు మరింత సౌకర్యవంతమైన జీవితం ఉంటుందని కంఠంశెట్టి లక్ష్మణరావు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రవికిరణ్



వరంగల్ వాయిస్, శాయంపేట : శాయంపేట మండలం తహరాపూర్ గ్రామానికి చెందిన తాటికొండ రవికిరణ్ ను బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ బీజేపీ పార్టీకి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో ప్రకటించారు. రవికిరణ్ బీజేపీ అనుబంధ బీజేవైఎం తహరాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా, బీజేవైఎం శాయంపేట మండల శాఖ అధ్యక్షుడిగా, గతంలోని వరంగల్ రూరల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా రెండు సార్లు, జీడబ్ల్యూఎంసీ 4వ డివిజన్ ఇంచార్జిగా, భూపాలపల్లి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ గా పార్టీకి ఎనలేని సేవలు అందించారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో తన సతీమణిని తహరాపూర్ సర్పంచ్ గా గెలిపించుకున్నారు. సర్పంచ్ గా కొనసాగుతూనే జడ్పీటీసీ ఎన్నికలలో పోటీ చేసి ఓటమిని చవిచూశారు. అంతే కాకుండా వివిధ మున్సిపల్ ఎన్నికలలో డివిజన్ ఇంచార్జిగా పనిచేసి బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. రవికిరణ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ కు, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా రాష్ట్ర నాయకులకు 12 సంవత్సరాల నుంచి తనతో పాటు పార్టీ కోసం పనిచేసిన శ్రేయోభిలాషులకు శాయంపేట మండల కార్యకర్తలకు ఆయన ధన్యవాదలు తెలిపారు. తన మీద నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలు నెరవేర్చుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



వరంగల్ వాయిస్, పరకాల : పట్టణంలో కోల్ కత్తాలోని ఆర్ జి కార్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం జరిపి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మహిళా కాంగ్రెస్ నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరకాల పట్టణంలోని అమరధామంలో ట్రైనీ డాక్టర్ అత్యాచారాన్ని ఖండిస్తూ ఆమె మృతి పట్ల సానుభూతి తెలుపుతూ క్రొవ్వొతులు వెలిగించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పంచగిరి జయమ్మ,మహిళా అధ్యక్షురాలు పసుల విజయ మాట్లాడుతూ వైద్యురాలిపై జరిగిన దారుణ అత్యాచారం, హత్య తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, పరకాల రూరల్ మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, చిన్నల గోనాథ్, చందుపట్ల రాఘవరెడ్డి, దుబాసి వెంకటస్వామి, రాజిరెడ్డి, లక్కం శంకర్, శనిగర విజయ, బుస భారతి, సాంబలక్ష్మి, దాట్ల కోమల, ఎండీ అఫీనా, నీల, బండి అంజలి, భుజం రాజమ్మ, పసుల భద్రయ్య, ఎండీ సాధిక్ పాషా, గుట్ట రమేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు, కమిటీ హాల్ నిర్మాణ పనుల పరిశీలన



వరంగల్ వాయిస్, చెన్నారావుపేట : సీసీ రోడ్డు కమిటీ హాల్ నిర్మాణ పనులను బుధవారం అధికారులు పరిశీలించారు. మండలంలోని నెంబర్ కాలనీలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీడీఎఫ్ నిధుల నుంచి కేటాయించిన సీసీ రోడ్డు హనుమాన్ టెంపుల్ వెనకాల కమిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించడానికి అధికారులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య గోపాల్, నాయక్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, వీరమల్ల సంపత్, మల్లస్వామి పృథ్వీరాజ్, ఐలయ్య, మీస

# గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తా

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



వరంగల్ వాయిస్, పరకాల : నియోజకవర్గంలో సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గీసుగొండ మండలం కోనాయిమాకుల వద్ద గల పీఎస్ఆర్ గార్డెన్స్ లో ఆర్డీఓ, తహసీల్దార్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి భూములు కోల్పోతున్న రైతుల అభ్యంతరాలు, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూములు కోల్పోతున్న రైతులు తమ అభిప్రాయాలను తన దృష్టికి తీసుకొని వస్తే రైతులకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరిహారం అందించే విషయంలోనూ రైతులకు న్యాయం జరిగేలా తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలు గ్రామాల బాధిత రైతులు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు తీసుకువెళ్లి మాట్లాడించాలని, భూమికి భూమి ఇవ్వాలని, పరిహారం పెంచాలని, రైతు కుటుంబాల పిల్లలకు ఉద్యోగావకాశం కల్పించాలని, అధికారులు ఉద్దేశపూర్వకంగా తమకు అన్యాయం చేస్తున్నారని రైతులు తమ అభ్యంతరాలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గత ఐదు సంవత్సరాల నుంచి ప్రజాప్రతినిధులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తానన్నారు. రైతులు ఎవరూ అధైర్య పడొద్దని, తాను అండగా ఉంటానని, రైతుల హక్కులను రక్షించడానికి తాను కృషి చేస్తానని అన్నారు. గత పాలకుల వైఖరి వల్లే రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ఇది రైతు ప్రభుత్వమని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వమని, ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు గతంలోనే తగు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు బాధితులకు అనుకూలమైన పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అభివృద్ధికి ఆటంకం కలిగించకుండా రైతులు సహకరించాలని ఎమ్మెల్యే రేవూరి కోరారు.

## రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలి

### కమలాపూర్‌లో బీజేపీ ధర్నా, రాస్తారోకో



వరంగల్ వాయిస్, కమలాపూర్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సక్రమంగా నెరవేర్చడం లేదని, ఇప్పటివరకు పూర్తిస్థాయిలో రైతులు రుణమాఫీ చేయలేదని, వెంటనే 100 శాతం రైతు రుణమాఫీ చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కమలాపూర్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ప్రధాన రహదారిపై బైఠాయించిన బీజేపీ శ్రేణులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి 10 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు రుణమాఫీ విడతల వారీగా చేస్తూ పూర్తిస్థాయిలో చేయకపోవడం శోచనీయమని కట్కూరి అశోక్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పెద్ద ఎత్తున నినదించారు. ధర్నాతో ప్రధాన రహదారిపై వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయి ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు పుప్పాల రాంబాబు, బండి కోటేశ్వర్, మౌటం రమేష్ బాబు, నద్దునూరి సదానందం, చెరుపల్లి రతన్, సుధాకర్, సుందరయ్య, దూలం కుమారస్వామి, బండి పవన్, రాకేష్, బ్రహ్మచారి, రాజ మల్లారెడ్డి, ఐలయ్య పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుధ్యం

### పట్టించుకోని మున్సిపల్ శాఖ అధికారులు



వరంగల్ వాయిస్, తొర్రూరు : స్థానిక మున్సిపాలిటీ పరిధిలో 16 వార్డులు ఉన్నాయి. అందులో కొన్ని వార్డుల్లో డ్రైనేజీ సమస్య, నీటి సమస్యతో ఆ కాలనీల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో అనేక వైరల్ ఫీవర్లతో బాధపడుతున్నామని కాలనీలకు చెందిన పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో సరైన డ్రైనేజీ సౌకర్యం లేక డ్రైనేజీ నిండి, చెత్తాచెదారంతో పేరుకు పోవడంతో మున్సిపల్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కూడా మున్సిపల్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. డ్రైనేజీలోని మురుగు నీరు బయటకు రావడంతో ఈగలు, దోమలు, దుర్వాసనతో కాలనీవాసులకు విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే స్పందించి మురుగు నీరుతో నిండి ఉన్న డ్రైనేజీలను తక్షణమే శుభ్రం చేయించాలని స్థానిక కాలనీవాసులు మున్సిపల్ శాఖ అధికారులను కోరుతున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతమే లక్ష్యం

### జీజేఎల్ఏ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి

### జీజేఎల్ఏ సభ్యత్వ నమోదు



వరంగల్ వాయిస్, హనుమకొండ : ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతమే జీజేఎల్ఏ లక్ష్యమని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఈ.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఈ. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జీజేఎల్ఏ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ జీజేఎల్ ఏ లో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ సంఘం ఏర్పడిన నాటి నుంచి అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేటు జూనియర్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతమే లక్ష్యంగా పాటుపడుతూ, పేద విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యను అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తు పునాదులు వేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా సంఘంలో సభ్యత్వం తీసుకున్న లెక్చరర్స్ కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సర్వీసుకు సంబంధించిన అన్ని రకాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. తమ మీద నమ్మకంతో జీజేఎల్ఏలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే.సంపత్ కుమార్, అధ్యాపకులు ఆర్ మాధవి, టి.మహిపాల్ రెడ్డి, ఆర్.రేవతి, సీహెచ్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అభివృద్ధి పనులే లక్ష్యంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద(ఎస్ డీఎఫ్ ) హనుమకొండ నగరంలోని 4వ డివిజన్ జ్యోతి బసు నగర్ లో రూ.10లక్షలు, 60వ డివిజన్ వడ్డేపల్లి, టీచర్స్ కాలనీలో రూ. 35లక్షలతో అంతర్గత రోడ్ల (సీసీ ) నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అగ్రగామిగా ఉంచుతానని వారు తెలియజేశారు. ఈ పర్యటనలో 4వ డివిజన్ పరిధిలోని లోటస్ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాలనీ వాసులతో కలియ తిరిగారు. ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజ్, నాలాలపై పేరుకుపోయిన పిచ్చి మొక్కలను త్వరగతన తీసేయాలని ఆదేశించారు. లోటస్ కాలానికి రోడ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు నివేదికలు అందించాలని తెలిపారు. లోటస్ కాలనిలో ప్రతి ఏటా వర్షాలతో నీట మునిగే ప్రాంతాలకు పరిష్కార మార్గాలను చూపుతానని నేరుగా కాలనీ వాసులకు వివరించారు. సాయంత్రం వరకు సంబంధిత శాఖల అధికారులు వార్డులో పర్యటించి సమస్యలను నివృత్తి చేసే పనిలో ఉంటారని తెలియజేశారు. ప్రత్యేక ప్రణాళికతో "గ్యాంగ్ వర్క్ " ను ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా రోజుకు ఒకటి లేదా రెండు వార్డులలో/కాలనీలలో మున్సిపాలిటీ, ఇతర శాఖల సిబ్బంది దాదాపు 20 మంది పనులు చేస్తారని తెలిపారు. వడ్డేపల్లి, టీచర్స్ కాలనిలో స్థానిక ప్రజల అభిష్ట మేరకు మరో 20లక్షల నిధులు కేటాయిస్తానని, ప్రస్తుత పనులను వేగవంతం చేయాలని కోరారు. వడ్డేపల్లిలో ఉన్నశ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట 4వ డివిజన్ లో మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, నాయకులు వీరగంటి రవీందర్, నలబోల సతీష్, బిన్ని లక్ష్మణ్, చీకటి ఆనంద్, 60వ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ ఏనుకొంటి పున్నం చందర్, యుగేందర్, నవీన్, కమల్, అక్మల్, సాదిక్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# విజయ బాలాజీ గార్డెన్ ప్రారంభోత్సవం

## హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జయశంకర్ జిల్లా భూపాలపల్లి నియోజకవర్గ పరిధి మోరంచపల్లి గ్రామం కొత్తపల్లి రోడ్డులో నూతనంగా నిర్మించిన విజయ బాలాజీ గార్డెన్ ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. యాజమాని ముకిరాల తిరుపతిరావు ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఫంక్షన్ హాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ సంపత్ రావు, నరెడ్ల తిరుపతిరెడ్డి, ముకిరాల మధు వంశీకృష్ణ, ఒద్దుల విజయ అశోక్ రెడ్డి, భూపాలపల్లి రూరల్ మండల అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, నూకల నరసింహారెడ్డి, పైడిపల్లి రమేష్, సుక్క రమేష్, వెంకట్ స్వామి, రామినేని రవీందర్, అంబాల శ్రీనివాస్, నలిమెల సదయ్య, సోషల్ మీడియా ఇంచార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్, సాయి చరణ్, తోట రంజిత్, పోలుసాని కోటేశ్వరరావు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసిస్ట్ల సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, జనగామ :** తెలంగాణ ఫార్మసిస్ట్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ బాధ్యులు బుధవారం హైదరాబాదులో జనరల్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ను కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో నడుస్తున్న చాలా మెడికల్, ఫార్మసీ షాపులలో రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ లచే అమ్మకాలు జరగడం లేదని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మెడికల్ షాపులకు ఫార్మసి చేసిన వారు వారి సర్టిఫికెట్లను కిరాయికి ఇస్తున్నారని తెలిపారు. ఫార్మసిస్ట్ లు చట్టాల ద్వారా సంక్రమించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించేలా చూడాలని కోరారు. సొంతంగా జనరల్ కౌంటర్స్, మెడికల్ స్టోర్స్ పెట్టుకోవడానికి కూడా తెలంగాణ రాష్ట్రానికి సరిపోయేంత మంది ఫార్మసిస్ట్ లు సిద్దంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో నడుస్తున్న ఫార్మసీ, మెడికల్ షాప్ లలో గౌరవప్రదమైన వేతనానికి మాత్రమే పనిచేస్తామని పేర్కొన్నారు. రోగులకు డిస్పెన్సింగ్ ఔషధ నియత్రణ చట్టాలకు లోబడి మాత్రమే పని చేస్తామన్నారు. డిప్లొమా ఫార్మసిస్ట్ లకు రూ.30,000, డిగ్రీ ఫార్మసిస్ట్లకు రూ.40,000, మాస్టర్ ఆఫ్ ఫార్మసీ ఫార్మా డి వారికి రూ.50,000 వేతనాలు ఇవ్వాలని మెడికల్ షాపు యాజమానులకు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీపీఏజాక్ చైర్మన్ బత్తిని సత్యనారాయణ, ఎం.రాధాకృష్ణ గౌడ్, మహబూబబాద్ అధ్యక్షుడు తన్నీరు వేణు, ఆదిలాబాద్ అధ్యక్షుడు పి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్య అవగాహన సదస్సు




**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల ధర్మసాగర్ లో మానసిక ఆరోగ్య అవగాహన సదస్సు జరిగింది. ప్రముఖ మానసిక వైద్యుడు డాక్టర్ ప్రహసిత్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని, వాటి సాధనకు స్థిరత్వంతో కూడిన నిత్య సాధన చేయాలని కోరారు. నిరాశ, నైరాశ్యం, నిర్వేదం వంటి రుగ్మతలను దరి చేరకుండా ధైర్యం ఆత్మ విశ్వాసంలతో జీవన ప్రస్థానం కొనసాగాలని కోరారు. మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాల వలన అసాంఘిక నేర ప్రవృత్తి, మానసిక, శారీరక అనారోగ్యాలకు దారి తీస్తుందని అన్నారు. నైపుణ్యాల, చదువులో వెనుకబడడం వంటి అంశాలు ఆత్మహత్య ఆలోచనలకు దారితిస్తాయని అన్నారు. ఆసక్తి ఉన్న కెరీర్ లో పట్టు కోసం కృషి, నియమబద్ధ జీవనం కొనసాగించాలని విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ గోపీనాథ్, ఎన్ఎస్ఎస్ అధికారి మంజుల, అధ్యాపకులు వెంకట్ రాములు, అజం రాజేందర్, సదానందం, ప్రభాకర్, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల వ్యవసాయ అధికారిగా జైసింగ్



**వరంగల్ వాయిస్, నడికూడ :** నడికూడ మండల వ్యవసాయ అధికారిగా జై సింగ్ ను నియమిస్తూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అధికారుల ఆదేశాల మేరకు మండల వ్యవసాయ అధికారిగా జైసింగ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 14 గ్రామాలలో ఉన్న రైతులు ఎలాంటి సమస్యలు ఉన్న వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. అదేవిధంగా చర్లపల్లి వ్యవసాయ విస్తరణ అధికారిగా రామకృష్ణ, రాయపర్తి వ్యవసాయ విస్తరణ అధికారిగా ప్రశాంత్ బాధ్యతలు చేపట్టారు.

# మెరుగైన వైద్యం అందించాలని వేడుకోలు

## జూన్ 23న ఆర్డీవో వాహనం ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

### ఒకరు మృతి, మరోకరి పరిస్థితి విషమం

### ప్రభుత్వం స్పందించాలని కుటుంబీకుల వినతి

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** పరకాల–భూపాలపల్లి కొంపెల్లి క్రాస్ ప్రధాన రహదారిపై గత నెల జూన్ 23న ఉదయం సుమారు 10 గంటలకు భూపాలపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి మంగీలాల్ వాహనం బైకును ఢీ కొట్టడంతో ఇద్దరికి తీవ్రగాయాలు పాలై వారి పరిస్థితి విషమంగా మారింది. పుల్లురాయపల్లికి చెందిన సంపత్ ఆర్టీసీ డ్రైవర్, గుడాల ఎల్లయ్యలకు తీవ్ర గాయాలు కాగా వారిని జిల్లా వంద పడకల ఆసుపత్రికి తరలించి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ లోని అజార ఆసుపత్రికి తరలించారు. వెనుకాల కూర్చున్న అతడు చికిత్స పొందుతూ మృతి చెందారు. సంపత్ ను అజరా ఆసుపత్రిలో పది రోజులపాటు చికిత్స చేశారు. అనంతరం హైదరాబాద్ కు తరలించారు. అక్కడ ఒక 19 రోజులు అక్కడి డాక్టర్లు చికిత్సను అందించి మీ పేషంటుకు సంబంధించిన ఆర్టీసీ సంస్థ బీమా ఇప్పటివరకు అయిపోయిందని అనడంతో దిక్కు తోచని పరిస్థితిలో కంపెనీ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ఇదంతా జరుగుతున్న వాహనం ఢీకొట్టిన ఆర్డీఓ మాత్రం ఇప్పటివరకు అతని గురించి కానీ, అతని ఆరోగ్య పరిస్థితి గురించి కానీ విచారించలేదు. ప్రభుత్వపరంగా ఎలాంటి సాయం అందలేదని బాధిత కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మెరుగైన వైద్యమందిస్తే తన భర్త బతుకుతాడని బాధితురాలు ప్రభుత్వాన్ని కోరుతుంది.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల కేంద్రానికి చెందిన పబ్బతి ప్రతాప్ రెడ్డి (ఆటో డ్రైవర్) మరణించగా స్పందించిన చెన్నారావుపేట ఆటో యూనియన్ బాధ్యులు వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కంది క్రిష్ణా రెడ్డి, సిద్ధ ఉపేందర్, యూనియన్ అధ్యక్షుడు బండారి సత్యం, ముఖ్య సలహాదారులు నాంపల్లి సంపత్, ముదురుకొల్ల భిక్షపతి, ఉపాధ్యక్షుడు సాదు రాజు, ప్రధాన కార్యదర్శి కొట్టం మోహన్, క్యాషియర్ ఉప్పుల రాజు, జాయింట్ సెక్రెటరీ అంధ్ర చిన్నయ్య, కమిటీ మెంబర్లు కరెడ్ల శివ, జంగిలి రాజు, సుంకరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఐడబ్ల్యూజేయూ కురవి మండల అధ్యక్షుడిగా దిలీప్




**వరంగల్ వాయిస్, బయ్యారం :** కురవి మండల ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఇంచార్జి అధ్యక్షుడిగా పోతుల దిలీప్ ను బుధవారం ఎన్నుకున్నారు. ఇప్పటికే జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్న దిలీప్ ను కురవి ఇంచార్జి అధ్యక్షుడిగా ఎన్నుకోటం జరిగింది. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించారని, సక్రమంగా తన విధులు నిర్వహిస్తానని తెలిపారు. జిల్లాలో ఏ విలేకరికి అన్యాయం జరిగిన నా దృష్టికి తెస్తే పరిష్కరించే దిశగా నడుచుకుంటానని పేర్కొన్నారు. ఈ బాధ్యతను అప్పగించిన ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ ప్రెసిడెంట్ చాపల కృష్ణారెడ్డికి, జిల్లా అధ్యక్షుడు పగడాల రామారావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్, బయ్యారం మండల అధ్యక్షుడు ఎం.విజయన్, జిల్లా ఉపాధ్యక్షుడు తేజావత్ రాఘవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వైభవంగా పోచమ్మ తల్లి బోనాలు



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో బుధవారం శ్రావణమాసంలో జరిగే గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాలు వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగే బోనాల పండుగను మహిళలు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున జరుపుకున్నారు. మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాలతో డబ్బు చప్పుల్ల మధ్యన కోలాహలంగా పోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకున్నారు. విశ్వ బ్రాహ్మణుల మొదటి బోనం అనంతరం గ్రామ ప్రజలు బోనం సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు.

## ఘనంగా జాతీయ వృద్ధుల దినోత్సవం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రామన్నపేటలోని డాక్టర్.ఏ .రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని రామన్నపేట చెందిన గుండు సరోజన, బ్రహ్మదేవుల శివలింగంలకు ట్రస్టుచే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ మాట్లాడుతూ ప్రతి మానవుడు వృద్ధుడు అవ్వడం సహజం కానీ, భగవంతుడు ఇచ్చిన మానవ జన్మకు చరితార్థం చేసుకోవడం అనేది ముఖ్యమన్నారు. అలాగే సరోజిని, సోమలింగం చేసినటువంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. అన్ని జన్మలోకెల్లా మానవ జన్మ అనేది శ్రేష్ఠమైనదని, సామాజిక సేవ, అట్టడుగు వర్గాలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం వర్ణానారతీయమన్నారు. ఈ కార్యక్రమంలో మెంబర్లు మంతెన రాజేష్, రామ శ్రీనివాసులు, తాడేపల్లి రాజేశ్వరరావు, ప్రకాష్, వనజ, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కోర్టు అడ్వకేట్‌గా సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా కోర్టు నూతన అడ్వకేట్ గా ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ నియమితులైన సందర్భంగా వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీవన్ కుమార్, అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ ముదస్సి సహా ఇతరులు కలిసి ఖాద్రీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ అడ్వకేట్ మాట్లాడుతూ చట్టాలపై రాజ్యాంగం హక్కులపై ప్రజలను చైతన్యం చేస్తామని, న్యాయం కోసం అలుపెరగకుండా కృషి చేస్తామని అడ్వకేట్ ఖాద్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కొత్తపెల్లి చిరంజీవి, అడ్వకేట్ రంజిత్, అడ్వకేట్ జానీ పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ జయప్రకాశ్ సేవలు ఎనలేనివి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆకారపు వీరలక్ష్మి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం గత ప్రిన్సిపాల్ జయప్రకాశ్ వీడ్కోలు సమావేశం ప్రస్తుత ప్రిన్సిపాల్ సముద్రాల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి 32 వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మా రవి హాజరై మాట్లాడుతూ గత ప్రిన్సిపాల్ జయప్రకాశ్ ఈ స్కూలుకు చేసిన సేవలను కొనియాడారు. మిగతా ముగ్గురు ఉపాధ్యాయులు కూడా ఈ స్కూల్ కు ఎంతో సేవ చేశారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, విద్యార్థుల విద్యాబుద్ధులు ఉపాధ్యాయ చేతిలో ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడిగా ఎండీ మోహినుద్దీన్



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పర్వతగిరి మండల పంచాయతీ కార్యదర్శుల ఎన్నిక కమిటీ బుధవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగాయి. జిల్లా అధ్యక్షుడు వేణు ప్రసాద్, కార్యదర్శి సదానందం ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా ఎండీ మోహినోద్దీన్, ప్రధాన కార్యదర్శిగా ఎం.సరిత, కోశాధికారిగా రాజు, సహా అధ్యక్షులుగా అశోక్, ఉపాధ్యక్షులుగా మాధవుడు, చైతన్యలు ఎన్నికయ్యారు. కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ పేర్కొంది.

# రేపటి నుంచి సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు

### జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ రాక

### చారిత్రక నగరం హనుమకొండలో ఏర్పాట్లు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తెలంగాణ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలకు చారిత్రక వరంగల్ మహా నగరం మరోసారి వేదిక కాబోతున్నది. ఈ నెల 22 నుంచి 24 వరకు మూడు రోజుల పాటు హనుమకొండలో సీపీఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు జరుగనున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ వేదికగా మూడు రోజుల పాటు ఈ రాష్ట్ర




నిర్మాణ కౌన్సిల్ సమావేశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ డీ.రాజా, జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, మాజీ ఎంపీ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై, దేశంలో, రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించనున్నట్లు తెలిపారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంతో పాటు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడంపై కూడాను చర్చ జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు సమావేశాల నిర్వహణకు హనుమకొండ పట్టణంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

# రైతు రుణమాఫీ కోసం రణం

### బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు ధర్నా

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ పార్టీ కార్యానిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్యుల అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్‌మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతులను రాజులను చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్ల పాలు చేస్తోందని ఆరోపించారు. రైతు రుణమాఫీ పూర్తిగా చేస్తామని చెప్పి ఎన్నికల్లో లబ్ధి పొందిన కాంగ్రెస్ నేడు కొంత మందికే చేసి రైతులను మోసం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తి అయ్యిందని అంటాడు.. మంత్రులు ఇంకా చెయ్యలేదు అంటారు. కల్లోల కాంగ్రెస్... రైతులను ఆగమాగం చేస్తోందని ఆరోపించారు.రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్‌తో గురువారం ధర్నా కార్యక్రమాన్ని పార్టీ పిలుపు మేరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ అయ్యే వరకు రైతులకు అండగా బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. రైతుబంధు నిధులు అతీగతి లేదని అన్నారు. ౖతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు ప్రభుత్వంపై పోరాటంలో కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, లోహితా రాజు, సోదా కిరణ్, నర్సింగ్, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, వేణు, యాదగిరి, నాయకులు మసూద్, జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్, నరెడ్ల శ్రీధర్, బండి రజినీకాంత్, రవీందర్ రావు, కృష్ణ, సదాంత్, షఫీ, ఖలీల్, రఘు, రామస్వామి, వెంకన్న, రాజు, రాజ్ కుమార్, విద్యార్థి నాయకులు వీర స్వామి, రాకేష్ యాదవ్, రాజ గోపాల్ రెడ్డి, శ్రీకాంత్, కళ్యాణ్ పాల్గొన్నారు.

## వ్యాపార వృత్తికి దూరమవుతున్న ఆర్యవైశ్యులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** "ఆర్యవైశ్యులు వ్యాపార వృత్తికి దూరం అవుతున్నారు" అని వరంగల్, స్టేట్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ పెద్ది వెంకటేశం అన్నారు. వాసవి క్లబ్ వరంగల్ ఇంచార్జి అధ్యక్షుడు తోట మార్కండేయ అధ్యక్షతన బుధవారం ఉదయం పిన్నవారి వీధిలోని క్లబ్ కార్యాలయ ప్రాంగణంలో "నిరుపేద వృద్ధులకు ఇచ్చే నెలవారీ పెన్షన్ పంపిణీ" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని క్లబ్ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. సరళీకృత ఆర్థిక విధానాలు, ఆర్థిక సంస్కరణల ప్రారంభం తరువాత చాలామంది ఆర్యవైశ్యులు తమ సాంప్రదాయ ప్రధాన వృత్తి వ్యాపారాన్ని వదిలి ఇతర రంగాల్లో స్థిరపడ్డారన్నారు. వారి కుటుంబ సభ్యులు కుడా విద్య, సేవా రంగాల కు ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగాల్లో స్థిర పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులు ఉద్యోగాలను, ఉపాధిని ఇచ్చే వ్యాపారం, వాణిజ్య రంగాలను వదిలి ఇతర రంగాలకు మరలటం ఒకింత శోచనీయమన్నారు. సేవలలో ఆర్యవైశ్యులు ముందుండటం, సమాజ అభివృద్ధిలో తమ వంతు సహాయం అందించటం ఆర్య వైశ్యులకు పుట్టుకతో, స్వతహాగా వచ్చిన గొప్ప లక్షణమన్నారు. క్లబ్ సెక్రటరీ పల్లెర్ల వీరన్న మాట్లాడుతూ ప్రతి నెల 15 మంది పేదలకు రూపాయలు మూడు వందల చొప్పున జనవరి నుంచి ఇస్తునట్టు, ఈ కార్యక్రమాన్ని డిసెంబర్ నెలవరకు నిరాటంకంగా కొనసాగిస్తామని తెలిపారు. ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పృథ్వీ రాజు మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టాలని క్లబ్ కు నిర్దేశనం చేశారు. గుమ్మదవెల్లి సత్యనారాయణ, పుల్లూరు కిషోర్, వాసుదేవులు, సుధాకర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రగతి, పర్యావరణ పరిరక్షణ జేవీవీ లక్ష్యం



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** అర్థం కాని చిక్కుముడులు విప్పి ప్రజలకు సుఖమయ జీవితాన్ని అందించే సైన్స్ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు కోవిల రాజేశ్వర్ తెలిపారు. దేశానికి పెను ప్రమాదాలుగా మారుతున్న మూఢ నమ్మకాలు, సైన్స్ ను వక్రీకరించడం అనే రెండు ప్రదాన అంశాలపై జేవీవీ కార్యకర్తలు ప్రజలకు వాస్తవాలను వివరించాలన్నారు. సైన్స్ ఫలాలు ప్రజలందరికి అందేలా జేవీవీ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో జేవీవీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ లక్ష్మి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణ భాను, జిల్లా పరిషత్ స్కూల్ హెచ్ఎం నరసింహారావులను సన్మానించారు. ప్రజల, ప్రగతి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా జేవీవీ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భిక్షపతి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శంకర్, బిచ్చు, రాము నాయక్, అప్పిరెడ్డి, కృపాకాంత, శేషు కుమారి, అనిత, గ్రేస్, మాలతి, శ్రీలక్ష్మి తదితరు పాల్గొన్నారు.

బుధవారం 21, ఆగస్టు 2024
www.warangalvoice.net

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డీఎంహెచ్ఓ డాక్టర్ కె.వెంకటరమణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రస్తుతం వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందున కాలానుగుణంగా సంభవించే వ్యాధుల పట్ల ప్రజలు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ పిలుపునిచ్చారు. బుధవారం కాశిబుగ్గ, దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన మలేరియా వ్యాధిగ్రస్తుడి ఇంటిని క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాల తెలుసుకున్నారు. అక్కడ నిర్వహించిన వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రస్తుతం సీజనల్ వ్యాధులు నమోదవుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ జ్వర పీడితులను గుర్తించి రక్ష పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి దోమలు, నీటి ద్వారా వచ్చే వ్యాధుల నుంచి రక్షణ పొందాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది సహకారంతో నీటి నిలువ ఉన్న ప్రాంతాలలో దోమల నివారణ మందు పిచికారి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు జిల్లాలో అదుపులోనే ఉన్నాయని, ప్రజలు వ్యాధుల పట్ల భయభ్రాంతులకు గురికాకుండా జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని, చికిత్స పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా నమోదైన మలేరియా వ్యాధిగ్రస్తుడి ఇంటి చుట్టుపక్కల ఆల్ఫా సైఫర్మెత్రిన్ అనే దోమల నివారణ మందు పిచికారి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కిరణ్, డాక్టర్ భరత్, ఇంచార్జి ఏఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్లు అజయ్, విజయేంద్ర కుమార్, హెల్త్ సూపర్ వైజర్లు సదానందం, మధుకర్, సీఓ జన్ను కోర్నెల్, వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ అధ్యాపకుడికి సన్మానం



**వరంగల్ వాయిస్, జనగామ :** ధర్మ కంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల జనగామలో పనిచేస్తున్న మహ్మద్ అఫ్జల్ ( ఆటోమొబైల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నీషియన్ ) అధ్యాపకులకు ఇటీవల జనగామ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధ్యాపకుడిగా ప్రశంసా పత్రం, సన్మానం పొందిన సందర్భంగా బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహమ్మద్ అఫ్జల్ ను కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుతున్న ఈ కళాశాలలో తోటి అధ్యాపకులు కూడా ఉత్తమ సేవలు అందించి రాబోయే కాలంలో ఎక్కువ సంఖ్యలో ఉత్తమ అధ్యాపకులు కావాలని కోరారు. విద్యార్థులు అధ్యాపకుల బోధనలు ఉపయోగించుకోవాలని సుంచించారు. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన అఫ్జల్ ను సన్మానించడం చాలా సంతోషంగా ఉందని కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ వస్కుల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా పరికరాలు వితరణ



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన రెగుల అనసూర్యమ్మ కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు క్రీడా పరికరాలను అందజేశారు. బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఆడుకోవడానికి క్రీడా పరికరాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆటవస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా రేగుల అనసూర్యమ్మ కృష్ణారెడ్డిల కుమారులు సంవత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, స్వామి రెడ్డి, నగేష్ రెడ్డిలు మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తమ గ్రామంలోని పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తమవంతు సహాయ సహాకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మాధవి మధు, మాజీ ఉపసర్పంచ్ గంప కుమార్, ప్రధానోపాధ్యాయులు గౌరీశ్వరి, ఉపాధ్యాయులు నర్సింహులు, కార్యదర్శిలు సంపత్, గుంటి సందీప్, కారోబార్ అఖిల్, అంగన్వాడీ టీచర్ స్వర్ణలత, గ్రామ పెద్దలు గంపల సోమయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్ట్



**వరంగల్ వాయిస్, కేయూ :** గంజాయి విక్రయిస్తున్న యువకుడిని బుధవారం కేయూసీ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతగట్టు క్యాంపు కెనాల్ వద్ద మంగళవారం రాత్రి 7 గంటలకు కేయూ ఎస్సై రవీందర్ పోలీస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఒక యువకుడు అనుమానస్పదంగా కన్పించడంతో అతడిని పట్టుకొని తనిఖీ చేశారు. దీంతో అతడి వద్ద సుమారు 4.6 కేజీల గంజాయి లభించిందని తెలిపారు . బహిరంగ మార్కెట్ లో ఈ గంజాయి విలువ రూ.1,16,000 వరకు ఉంటుందని, అతడి పేరు వివరాలు అడుగగా జగిత్యాలకు చెందిన పేరు కాసాల మణికంఠగా తెలిసింది. ఈ గంజాయిని అతడి స్నేహితుడైన మారంపల్లి జాక్ ఊరు జగిత్యాల అనే ఇద్దరు కలిసి భద్రాచలం వెళ్లి అక్కడి నుంచి కొనుక్కుని వచ్చినట్లుగా తెలిపాడు. వెంటనే అతడిని కేయూ పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి బుధవారం అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా కేయూ ఇన్స్పెక్టర్ సంజీవ్ మాట్లాడుతూ ప్రస్తుతం గంజాయి మీద ఉక్కు పాదం మోపుతున్నామని తెలిపారు. సీం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను నిర్మూలించడమే లక్ష్యంగా పోలీస్ వ్యవస్థ అహర్నిశలు కష్టపడుతుందని పేర్కొన్నారు. యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా అందరు గంజాయి నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపినిచ్చారు. ఈ కేసు దర్యాప్తు లో భాగమైన సిబ్బందిని ఇన్ స్పెక్టర్ సంజీవ్ అభినందించారు.

## బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మంతుర్తి శ్రీకాంత్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మంతుర్తి శ్రీకాంత్ ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు నాయిని సరస్వతి, బగ్గి రాజకుమార్, చిరంజీవిలకు ధన్యవాదాలు తెలిపారు.

## బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సోమేశ్ వర్మ

### వరంగల్ నుంచి రెండోసారి అవకాశం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వరంగల్ మట్టెవాడ 24వ డివిజన్ కు చెందిన సిలుసాని సోమేశ్వర్ వర్మ రెండవసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద నమ్మకంతో మరోసారి నాకు ఈ బాధ్యత అందించిన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ కు, అందుకు సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ కి, జిల్లా నాయకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులు నిరుద్యోగుల కోసం భారతీయ జనతా యువమోర్చా తరఫున మరింత పోరాడుతాననీ, వారి సమస్యల పరిష్కారం కోసం శయశక్తుల ప్రయత్నిస్తానని అన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



**వరంగల్ వాయిస్, రాయపర్తి :** ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు చాటుకున్నారు. రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన చినపెల్లి రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఎవరికి తోచినంత వారు ఆర్థిక సహాయం అందించాలని పిలుపునిచ్చారు. స్పందించిన కాలనీ వాసులు తలకొంత నగదును అందించారు. ఇలా సమకూరిన రూ.6500 నగదును రమేశ్ అంత్యక్రియల సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. మృతుడికి భార్యతో పాటు కుమారుడు, కూతురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పెండ్లి వెంకన్న, పెండ్లి రవీందర్, రాకేష్, వరుణ్, కుమార్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకొడపాకలో పోచమ్మ బోనాలు




**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో పోచమ్మ బోనాలను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం పెద్దకొడపాక గ్రామంలో కురుమ కులస్తులు పోచమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా డప్పు వాయిద్యాల మధ్యన ఊరేగింపుగా వచ్చి పోచమ్మ తల్లికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్, అమ్మ రవి, చిట్టి రమేష్, అమ్మ రాజు, రంజిత్, అశోక్, రమేష్, సాంబయ్య, అభి, రాజకుమార్, రాకేష్ పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కత్తుల అనిల్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా సంస్థాగత నియామకాల్లో భాగంగా బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆదేశాల మేరకు బీజేపీ ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణచారి బుధవారం ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కత్తుల అనిల్ ను నియమించారు. ఈ సందర్బంగా కత్తుల అనిల్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డికి, ఓబీసీ మొర్చా జిల్లా అధ్యక్షుడు పూర్ణా చారికి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్ రెడ్డికి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు సంపత్ రెడ్డికి, 1వ డివిజన్ అధ్యక్షుడు సురేష్ యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు. తనపైన మరింత బాధ్యత పెరిగిందని, ఓబీసీలో నావంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.



# కోలీవుడ్‌లోనూ క్యాస్ట్ కౌచింగ్

## సనమ్ శెట్టి ఆవేదన

క్యాస్టింగ్ కౌచ్ అంశం వెలుగులోకి వచ్చి బాగా చర్చనీయాంశం అవుతుంది. తాజాగా ఇప్పుడు తమిళ నటి, బిగ్ బాస్ బ్యూటీ సనమ్ శెట్టి కోలీవుడ్‌లోనూ క్యాస్టింగ్ కౌచ్ ఉందంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. దర్శక నిర్మాతల నుంచి సమస్యలు ఎదురవుతున్నాయని ప్రెస్‌మీట్ పెట్టి మరీ వాపోయింది. టెక్నికల్‌గా సమాజం ఎంత మారినా, మహిళలు ఎన్ని ఉన్నత చదువులు చదివినా అన్ని రంగాల్లోనూ మహిళలకు వేధింపులు తప్పట్లేవన్నారు. ఇటీవలే మలయాళ పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్‌పై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదిక గురించి తెలిసి నేను షాకయ్యానని.. అక్కడ ఉన్న అదేవిధమైన పరిస్థితులు తమిళ చిత్ర పరిశ్రమలోనూ ఉన్నాయని పేర్కొంది. ఇక్కడ జరుగుతున్న అకృత్యాలను బయటపెట్టడానికి ఎవరూ ముందుకురారని.. నేనూ ఇలాంటి చేదు సంఘటనలు ఎదుర్కొన్నా అన్నారు.ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు.. ఎందుకు మాట్లాడారని చాలామంది అడుగుతున్నారన్నారు. దీంతో అప్పటి పరిస్థితుల రీత్యా కొన్నిసార్లు బయటకువచ్చి మాట్లాడలేక పోతున్నామని సనమ్ తెలిపింది. అయితే.. కొద్ది రోజుల క్రితం కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య ఉదంతం అనంతరం సనమ్ షెట్టి తన సోషల్ మీడియా వేదికగా వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఓ వివాదాస్పద వీడియోను షేర్ చేసింది. మహాలక్ష్మి దేవి పూజను అందరూ జరుపుకుంటున్నామని.. కానీ మన మధ్య నడిచే దేవతలు అత్యాచారానికి, హత్యలకు గురవుతారని, ప్రాణాలు కాపాడే దేవదూత లాంటి ఓ డాక్టర్‌ను అనాగరికంగా హత్య చేస్తే.. కోల్‌కతాలో రీలకెయిమ్ ది నైట్ అనే ఉద్యమాన్ని ప్రారంభించారు. నేను దానిని చెన్నైలో క్లెయిమ్ ది నైట్‌గా ప్రారంభించాలనుకుంటున్నా అన్నారు. ఈ నిరసనలో నాతో కలిసి బాధితురాలికి న్యాయం చేయడంలో సాయం చేయాలని కోరుతున్నానని శెట్టి ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాక ఓ ఆడపిల్ల అనుమతి లేకుండా తాకడానికి ఎవరికీ అధికారం లేదన్నారు. తాను ఓ నటిని, ఎంటర్‌టైన్ చేయడమే నా వృత్తి అలాగని ఆఫర్ల కోసం శరీరాన్ని అమ్ముకోనంటూ సనమ్ శెట్టి సంచలన వాఖ్యలు చేసింది.

దీంతో సనమ్ వాఖ్యలపై ఇప్పుడు సోషల్ మీడియాలో నెగిటివ్ కామెంట్స్ పెడుతూ ట్రోల్ చేస్తున్నారు. ఇదిలాఉండగా 2012లో తమిళంలో వచ్చిన అంబులి అనే సినిమాతో కథానాయికగా అరంగేట్రం చేసిన ఈ మిస్ సౌత్ ఇండియా సనమ్ శెట్టి ఆ తర్వాత తమిళంలో పాతిక సినిమాల వరకు చేసింది. తెలుగులో మహేశ్ బాబు శ్రీమంతుడులో ఓ చిన్న క్యారెక్టర్‌తో పాటు సంపూర్ణేశ్ బాబు సింగం 123, బిగ్‌మాస్ మానస్ హీరోగా వచ్చిన ప్రేమికుడు సినిమాల్లో హీరోయిన్‌గా కూడా చేసింది.

# కథకు తగ్గ పాత్రను చేయడం ఇష్టం

చిత్రపరిశ్రమలో ఎంతో మంది ప్రతిభ కలిగిన నటీనటులున్నారని, అలాంటి వారికి సినిమాల్లో అవకాశాలు రాకపోవడం ఎంతో బాధగా ఉందని యువ నటి శ్రీనిహ అన్నారు.'50-50' చిత్రంలో హీరోయిన్ చెల్లెలి పాత్ర ద్వారా తమిళ వెండితెరకు పరిచయమైన శ్రీనిహ 'ఆణ్ దేవతై', 'సైకో', హీరో సంతానం నటించి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'ఇంగే నాంగ దాన్ కింగు' వంటి చిత్రాల్లో ముఖ్య పాత్రలు పోషించింది. ప్రస్తుతం '8 తోట్టాగల్' ఫేం వెట్రి, సీనియర్ నటుడు సత్యరాజ్ ప్రధాన పాత్ర లో తెరకెక్కుతున్న సస్పెన్స్ థ్రిల్లర్ జానర్ మూవీలో కీలక పాత్ర పోషిస్తుంది. హీరోయిన్‌గా నటించడానికి అన్ని రకాల అర్హతలున్నప్పటికీ ఆమెకు కేవలం చిన్నచిన్న పాత్రలకే పరిమితమైంది. ఈ క్రమంలో ఇప్పటివరకు తన సినీ ప్రయాణంపై ఆమె స్పందిస్తూ, 'కంటెంట్ బాగుంటే ఎలాంటి పాత్ర అయినా పోషించేందుకు సిద్ధంగా ఉన్నాను. నృత్య శిక్షణ సమయంలో ఉన్నప్పుడు తొలిసారి మోడలింగ్‌లో అవకాశం రావడంతో అంగీకరించి అప్పటినుంచి అనేక వాణిజ్య ప్రకటనలో నటించానని తెలిపింది. తర్వాత సినిమాల్లో నటించే అవకాశం వరించిందరని, దర్శక ద్వయం జేడీ-జెర్రీలతో కలిసి పనిచేశానుని తెలిపింది. అయితే ఆ తరహా ఒకే తరహా, గ్లామర్ ఎక్స్‌పోజింగ్ పాత్రలు వరుసగా వస్తుండటంతో వాటిని నిరాకరించానని పేర్కొంది. సంతానంతో కలిసి నటించడం మంచి అనుభవం. ఆయన నన్ను కోలీవుడ్ ప్రియాంకా చోప్రాగా వర్ణించడం మరిచిపోలేని అనుభూతి. తమిళ చిత్రపరిశ్రమలో కేవలం హీరోయిన్ పాత్రలకు మాత్రమే కాకుండా, ఇతర పాత్రలకు కూడా తమిళ కళాకారులకు అవకాశాలివ్వాలన్నారు. విలన్‌తో సహా అన్ని రకాల పాత్రలు పోషించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆమె పేర్కొన్నారు.



# భారతీయ చిత్రపరిశ్రమపై చిన్నచూపు

బాలీవుడ్ చిత్రపరిశ్రమపై కాంతార హీరో సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో భారతదేశాన్ని బాలీవుడ్ చిత్రాలు తక్కువ చేసి చూపిస్తున్నాయన్నారు. ఇటీవలే ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారతీయ సినిమాలు, ముఖ్యంగా బాలీవుడ్ చిత్రాలు భారతదేశాన్ని తక్కువ చేసి చూపిస్తున్నాయి. ఈ కళాత్మక చిత్రాలను గ్లోబల్ ఈవెంట్‌లకు ఆహ్వానిస్తారు. రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతారు. నా దేశం, నా రాష్ట్రం, నా భాష.. వీటన్నింటి గురించి సానుకూలంగా ఎందుకు చూపించకూడదు..? దేశం గర్వపడేలా సినిమాలు తీయాలని ప్రయత్నిస్తున్నాను. నా సినిమాల ద్వారా భారతదేశాన్ని పాజిటివ్ నోట్‌లో చూపించాలనుకుంటున్నా' అని చెప్పుకొచ్చారు. రిషబ్ శెట్టి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. 70వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లోనూ ఈ చిత్రం సత్తా చాటింది. ఈ సినిమాలో నటనకు గానూ రిషబ్ షెట్టి ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు గెలుచుకోవడమే కాకుండా.. ఉత్తమ ప్రేక్షక ఆదరణ అందించిన చిత్రంగా కాంతార నిలిచింది. దీంతో రిషబ్ శెట్టిపై ప్రశంసల వర్షం కురుస్తోంది.






# పుష్ప-2 పై ర్యూమర్స్ కంటిన్యూ...

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం పుష్ప-2 క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. పుష్పరాజ్‌గా మొదటిపార్ట్‌తో అల్లు అర్జున్ తన నటనతో, సుకుమార్ తన టేకింగ్‌తో ఎంతటి సన్సేషన్ సృష్టించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, యలమంచి రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ చిత్రం నుంచి ఇప్పటి వరకు వచ్చిన రెండు సాంగ్స్ చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి. అంతేకాదు ఈ సినిమా నుంచి వదిలిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు కూడా అనూహ్య స్పందన వచ్చింది. మొదటగా ఈ చిత్రాన్ని ఆగస్టు 15న విడుదల చేద్దామనుకున్నారు. అయితే చిత్రీకరణ బ్యాలెన్స్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పెండింగ్‌గా వుండటంతో డిసెంబర్ 6కు చిత్ర విడుదలను వాయిదా వేశారు. ఇక అప్పటి నుంచి ఈ చిత్రంపై పలు రూమర్స్ వస్తున్నాయి, అల్లు అర్జున్, సుకుమార్‌ల మధ్య గొడవలు, ఈ సినిమా మళ్లీ వాయిదా వేస్తారు. సమ్మర్‌కు రిలీజ్ చేశారు. ఇలా రకరకలా ఊహగానలు ఈ చిత్రంపై వున్నాయి. అంతేకాదు మెగాస్టార్ ఫ్యామిలీకి, అల్లు ఫ్యామిలీకి మనస్పర్థలు వచ్చాయని అల్లు అర్జున్ తన ఫ్రెండ్ కోసం వైసీపీ అభ్యర్థిని సపోర్ట్ చేయడంతో బన్నీని మెగా క్యాంప్ దూరం పెట్టిందని ఇలా రకరకాల ప్రచారాలు వున్నాయి.అయితే ఇవన్నీ అసత్య ప్రచారాలన్నీ పలు సార్లు మెగాస్టార్ కాంపౌండ్, అల్లు ఫ్యామిలీ వాళ్లు చెప్పినా.. రూమర్స్ ఆగడం లేదు.

# అనాథగా మారుతున్న అంగన్వాడీ కేంద్రాలు

**సమయపాలన పాటించని వైనం**
**సీడీపీఓ లేక పర్యవేక్షణ కరువు**



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ ప్రోగ్రాంలో భాగంగా 1975లో స్థాపించబడిన అంగన్‌వాడీ సర్వీసెస్ అనేది భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో అమలు చేసే కేంద్ర ప్రాయోజిత పథకం. 0-6 సంవత్సరాల వయసు కలిగి చిన్నారులను, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారాన్ని అందించడంతోపాటు దేశంలోని అన్ని గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా అందుతున్న సౌకర్యాలను, గర్భనిరోధక సలహాల, పోషకాహార విద్య, ప్రీ-స్కూల్ కార్యకలాపాలతో సహా అనేక రకాల ఆరోగ్య సంరక్షణ కార్యకలాపాల కేంద్రంగా పనిచేస్తున్న అంగన్వాడీ కేంద్రాలు మహబూబాబాద్ జిల్లాల్లో పర్యవేక్షణ లోపించి కుంటుపడుతున్నాయి. మానిటరింగ్ లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. చాలవరకు సెంటర్లు అలస్యంగా తెర్చుకోవటం.. త్వరగా తాళం వేయటం నిత్య కృత్యంగా మారాయి.

### పర్యవేక్షణ కరువు..

మానుకోట జిల్లా డోర్నకల్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్లు కుంటుపడుతున్నాయి. గత రెండు సంవత్సరాల క్రితం బదిలీపై ఇక్కడికి సీడీపీఓగా వచ్చిన లక్ష్మిని రాజకీయ ఒత్తిడితో మహబూబాబాద్ లోని బాల రక్షక భవన్ (బీఆర్బీ)కు డిప్యూటేషన్ పై పంపించిన ఆధికారులు మహబూబాబాద్ లో ఏసీడీపీఓ విధులు నిర్వహిస్తున్న ఎల్లమ్మను డోర్నకల్ ప్రాజెక్ట్ కు డిప్యూటేషన్ పై బాధ్యతలు అప్పగించారు. అయితే ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో ఎల్లమ్మను మరిపెడకు ఈ నెల 1వ తేదీన బదిలీ చేయడంతో డోర్నకల్ ప్రాజెక్ట్ సీడీపీఓగా చార్జ్‌లో ఉన్న లక్ష్మి బీఆర్బీ నుంచి ఇక్కడికి తిరిగి రాలేదు. దీంతో గత 20 రోజులుగా రెగ్యూలర్ సీడీపీఓ లేక గ్రామాల్లోని అంగన్వాడి సెంటర్ లో పర్యవేక్షణ కరువైంది. జిల్లాలోని కురవి, డోర్నకల్, గార్ల మండలాలను జోడించి డోర్నకల్ ప్రాజెక్ట్ గా ఏర్పాటు చేశారు. వీటిని 13 క్లస్టరుగా విభజించారు. దాదాపు 2,500 మంది చిన్నారులు, 308 సెంటర్ల, 295 టీచర్లు, 13 మంది సూపర్వైజర్లు ఈ ప్రాజెక్ట్ లో విధులు నిర్వహిస్తున్నారు.

### కంటుపడుతున్న లక్ష్యం..

కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేసేందుకు ఫ్రీ స్కూల్స్ పాలసీని తీసుకువచ్చింది. బాలింతలు గర్భవతులకు పాలు, కోడిగుడ్లతోపాటు పౌష్టికాహారాన్ని అందిస్తోంది. వీటన్నిటినీ మానిటరింగ్ చేసేందుకు సూపర్వైజర్ లను సైతం బదిలీ చేసింది. కాగా సూపర్వైజర్లలతో పాటు సెంటర్లపై పర్యవేక్షణ చేసే అధికారి సీడీపీఓ లేకపోవడంతో గ్రామాల్లో అంగన్వాడీలు నిర్వహించే పనుల్లో జాప్యం జరుగుతోంది. సంబంధిత అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి రెగ్యూలర్ సీడీపీఓను నియమించాల్సిందిగా చిన్నారులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. కాగా ఈ విషయంపై సీడీపీఓ లక్ష్మిని వివరణ కోరగా తనను గత కొంతకాలం క్రితం బీఆర్ బి సెంటర్ కు డిప్యూటేషన్ పై పంపించిన విషయం వాస్తవమే. తన సొంత స్థానమైన డోర్నకల్ ప్రాజెక్టుకు తిరిగి పంపించాల్సిందిగా ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసుకున్నానని వివరించారు. వారి ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నానని తెలిపారు.

## అంగన్వాడీల్లో కుళ్లిన గుడ్లు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ పట్టణంలోని అంగన్వాడి కేంద్రాల నుంచి బాలింతలు, గర్భిణీలు, చిన్న పిల్లలకు సరఫరా చేస్తున్న కోడి గుడ్లు పూర్తిగా కుళ్ళిపోయి తినడానికి పనికి రాకుండా ఉంటుంన్నాయని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి ఆరోపించారు. ఇలాంటి గుడ్లను సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పౌష్టికాహారం కోసం అందించాల్సిన గుడ్డు సైజు చిన్నదిగా ఉండడంతోపాటు కళ్లిపోయినవి సరఫరా అవుతున్నాయని ఆరోపించారు. వీటిని సరాపర చేసే సంస్థ, కాంట్రాక్టర్ బిల్లుల కోసమే తప్ప ప్రజల ఆరోగ్యాలతో సంబంధం లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. వీటిని వినియోగించడంతో బాలింతలు, చిన్నపిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు.

# అభివృద్ధికి అండగా ఉంటా



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్‌పూర్ :** స్టేషన్ ఘన్‌పూర్ మండలం, శివునిపల్లి గ్రామంలోని కేఆర్ గార్డెన్స్ లో బుధవారం నియోజకవర్గ పాస్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కడియం కావ్యతోపాటు కడియం శ్రీహరిని ఘనంగా సన్మానించారు. అనంతరం స్టేషన్ ఘన్‌పూర్ మండలం, శివునిపల్లి గ్రామంలో నూతన చర్చి దర్వాజా పూజ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ మొదటి విడుత నిధుల నుంచి నియోజకవర్గంలోని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంజూరు ఇస్తానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి తన తండ్రిగారైన ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యలపై పార్లమెంట్ లో గలమెత్తుతానని స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ కడియం కావ్య గెలుపు కోసం ప్రార్థనలు చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు. ఒకే వేదికపై తండ్రి ఎమ్మెల్యేగా, కూతురు ఎంపీగా చూడడం కన్నుల పండుగగా ఉందన్నారు. అది మీ అందరి ఆశీర్వాదం వల్లే సాధ్యమైందన్నారు. ప్రతి ఒక్కరి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. రాజకీయ కోట్లాటలు లేని నియోజకవర్గంగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్దాం అని పిలుపునిచ్చారు. క్రిస్టియన్ అంటే జీవిత విధానాన్ని నేర్పే మార్గం దర్శకలుగా ఉండాలి అని అన్నారు. చర్చి పాస్టర్ లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, నిరుపేద పాస్టర్ లకు అండగా ఉంటానాని ఎమ్మెల్యే అన్నారు. ఇల్లు లేని పాస్టర్లకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని వెల్లడించారు. గ్రామాల్లో శ్మశాన వాటికల ఏర్పాటుతో పాటు త్వరలో ఘనపూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తానని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న చర్చిలకు అనుమతులు ఇప్పిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండలాల పాస్టర్ అధ్యక్షులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలో పడిన వ్యక్తిని కాపాడిన ఇన్ స్పెక్టర్

**అభినందించిన డీజీపీ**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ పక్కనున్న గుంతలో రెండు రోజుల క్రిత పడి చావుబతుకుల మధ్య ఉన్న గుర్తుతెలియని వ్యక్తిని ఇన్ స్పెక్టర్ గోపి కాపాడి అందరిచేత శభాష్ అనిపించుకున్నారు. వివరాల్లోకి వెలితే..రైల్వే ట్రాక్ పక్కనున్న గుంతలో రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి పడిపోయాడు. విషయాన్ని మంగళవారం గుర్తించిన స్థానికులు డయల్ 100 ఫోన్ చేయగా బీసీ2 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ హఫీజ్ పాషా మట్టెవాడ ఇన్ స్పెక్టర్ గోపికి విషయం చేరవేశారు. దీంతో రంగంలోని దిగిన ఇన్ స్పెక్టర్ గోపి 20 ఫీట్ల లోతు ఉన్న నీటి గుంతలోకి దిగి సదరు వ్యక్తిని భుజాలపై ఎత్తుకొని రోప్ సహాయంతో బయటకు తీసి కాపాడారు. అనంతరం హాస్పిటల్‌కి తరలించారు. ఈ సందర్భంగా మట్టేవాడ ఇన్ స్పెక్టర్ గోపితోపాటు బ్లూ కోర్ట్ సిబ్బందిని, కానిస్టేబుల్లను అక్కడున్న పలువురు అభినందించారు. ఇన్ స్పెక్టర్ గోపి చేసిన సాహసం విషయం రాష్ట్ర డీజీపీ దృష్టికి వెళ్లడంతో ఆయన సోషల్ మీడియా వేధికగా ఇన్ స్పెక్టర్ గోపిని అభినందించారు. అసుపత్రిలో చికిత్స పొందుతున్న సదరు వ్యక్తిని బుధవారం ఇన్ స్పెక్టర్ గోపి పరిమర్శించి దుస్తులు, ఆహారం అందజేశారు.

# ఫొటో జర్నలిస్టులకు ఘన సన్మానం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫొటో జర్నలిస్ట్ అవార్డులు పొందిన క్లబ్ సభ్యులైన ఐదుగురు ఫొటో జర్నలిస్టులను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫొటో జర్నలిస్టులు గోకారపు శ్యాంకుమార్, వీరగోని హరీష్, చేతి శ్రీనివాస్, కుడుతాల రమేష్, మెరుగు ప్రతాప్ లను క్లబ్ కార్యవర్గం శాలువా కప్పి, పూల మాలలు వేసి, మెమోంటోలు అందించి ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గొకారపు శ్యాంకుమార్, కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, అల్లం రాజేష్ వర్మ, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, జి దిలీప్, శ్రీకాంత్, మంచాల రాజు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలు పెంచుకోవాలి

**వాగ్దేవి కళాశాల సెక్రటరీ డాక్టర్ దేవేందర్ రెడ్డి**




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వాగ్దేవి కళాశాలలో నూతన విద్యార్థులకు దిశా మార్గదర్శనం, ప్రేరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. బొల్లికుంట వరంగల్ నందు గల వాగ్దేవి గ్రూప్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలకు మొదటి సంవత్సరంలో చేరబోయే విద్యార్థులకు వాగ్దేవి సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాక్టర్ సీహెచ్.దేవేందర్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తుకు దిశా నిర్దేశనం, ప్రేరణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు వెయ్యి మంది విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అధ్యాపకులే మా కళాశాలలకు వెన్నెముక అన్నారు. తల్లిదండ్రులను, అధ్యాపకులను గౌరవిస్తూ చదివితే భవిష్యత్తు బంగారు మయమవుతుందన్నారు. నిరంతరం పారిశ్రామిక అనుసంధాన శిక్షణ తరగతులకు హాజరవుతూ ఉద్యోగ నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. వాగ్దేవి కళాశాల ప్రాంగణం పరిశోధనలకు అనుకూలమన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ప్రకాష్, డాక్టర్ సయ్యద్ ముస్తాక్ అహ్మద్ లు మాట్లాడుతూ కళాశాలలో ఉన్నటువంటి సెంటర్ అఫ్ ఎక్సలెన్సులు ఉపయోగించుకుని నైపుణ్యం పెంచుకుంటే బహుళ జాతీయ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించవచ్చున్నారు. కళాశాలో పరిశ్రమలకు కావలసిన అత్యుత్తమ సిలబస్ పెంపొందించి భోధిస్తున్నామన్నారు. మనసుపెట్టి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి.ప్రసాద రావు, ప్రాంగణ నియామకాల డీన్ ప్రొఫెసర్ ఎస్ఎస్ వివిఎన్.శర్మ, పరీక్షల కంట్రోలర్ ప్రొఫెసర్ బెనర్జీ, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి రావు , పరిపాలన డీన్ శశిధర్, వివిధ విభాగాధిపతులు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com